



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 31 మే 2025 పేజీలు 10


## మాకు గూడు కల్పించండి

▶▶ అద్దెకు ఇండ్లు ఇవ్వడం లేదు

▶▶ ఎమ్మెల్యేతో గోడు వెల్లబోసుకున్న సిక్కులు




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 30): కష్టపడి పనిచేస్తూ జీవనం వెల్లదీసుకుంటున్న తమకు షాద్‌నగర్ పట్టణంలో అద్దెకు కూడా ఇండ్లు ఇవ్వడం లేదని తమకు ప్రభుత్వం డబల్‌బెడ్‌రూమ్ లను కేటాయించి ఆదుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పట్టణంలోని సిక్కులు కొంతమంది తమ గోడు వెల్లబోసుకున్నారు. శుక్రవారం పట్టణంలోని కేశంపేట రోడ్డు పక్కన తాత్కాలిక గుడిసెల్లో నివాసం ఉంటున్న సిక్కులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. మిగతా 2లో

## భూ సమస్యల పరిష్కారానికి జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు



### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (మే,30):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా, జూన్ 3వ తేదీ నుంచి జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఓ ప్రకటన లో శుక్రవారం తెలిపారు. మేడ్చల్, శామీర్ పేట్, ఘట్కేసర్, మూడుచింతలపల్లి, గండిమైసమ్మ దుండిగల్ మండలాల్లోని గ్రామాల వారీగా ఈ సదస్సులు నిర్వహించనున్నట్టు వివరించారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు గ్రామాల్లో జరిగే ఈ సమావేశాల్లో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారు. గ్రామస్థులు తమకు ఉన్న భూ సమస్యలపై ఆధారాలతో కూడిన ఫిర్యాదులను, దరఖాస్తులను స్థానిక రెవెన్యూ అధికారులకు అందించవచ్చని కలెక్టర్ సూచించారు. "ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందేందుకు ముందుకు రావాలి" అని కలెక్టర్ గౌతం పిలుపునిచ్చారు. రెవెన్యూ సదస్సుల పూర్తి షెడ్యూల్‌ను అధికారులు త్వరలో విడుదల చేయనున్నారని సమాచారం.

## ధాన్యం రైతు గోస.. కొనుగోళ్లలో నిర్లక్ష్యం.. అన్నదాతకు శాపం..

- వర్షానికి తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం - మిల్లర్లు,అధికారుల మధ్య లోపించిన సమన్వయం
- ధాన్యం కొనుగోలులో సర్కారు విఫలం - సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే ధాన్యం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు - అందాల పోటీల పైన ఉన్న శ్రద్ధ.. రైతులపై ముఖ్యమంత్రికి లేదు
- వారంలోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి.. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తాం
- జుంటుపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్

**యాలాల మేజర్ న్యూస్:(మే 30)** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం వర్షానికి తడిసి మొలకలు రాగా.. కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లో అన్నదాతలు అరి గోస పడుతున్నారని బీసీ కమిషన్ మాజీ సభ్యులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్ మండిపడ్డారు. తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో ఆయన పర్యటించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ యాసంగిలో వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా.. మిగతా 3లో



## బీజేఎంసీలో పడకేసిన పారిశుద్ధ్యం

- ఏకంగా హైవేపైనే చెత్త వేస్తున్నా తొలగించని అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



గండిపేట్, మేజర్ న్యూస్ (మే 30): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పారిశుద్ధ్య నిర్వాహణలో అధి కారులు, సిబ్బంది పూర్తిగా వైఫల్యం చెందు తున్నారు. నిత్యం చెత్తను సేకరిస్తున్నావ ంని గొప్పలు చెప్పుకునే అధికారులు రోడ్లపై చెత్తను ఎక్కడబడితే అక్కడ వేసినా పట్టించుకున్న పాపన పోలేదని అధికారులు మండిపడుతున్నారు. స్థానికంగా పారిశుద్ధ్యానికి పెద్ద పీఠ వేస్తున్నామని గొప్పలు చె ప్పుకుంటున్నారని వివరించారు. రోడ్డుపై చెత్తను తొలగించాల్సిన సిబ్బందికి ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా బీజాపూర్ హై వే పక్కన ఉన్న ఎర్రకుంట పరిసరాల్లో చెత్తా చెదారాలతో నిండిపోయిందని స్థానికులు తెలుపుతున్నారు. ఏకంగా హైవేపైనే చెత్త రోడ్డుపై ఉంటే అధికారులు తొలగించకుండా చోద్యం చూస్తున్నారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వాహణకు చర్యలు తీసుకునే అధికారులకు ఈ చెత్త కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఆదర్శమైన కార్పోరేషన్ అంటే ఇలానే ఉంటుందా అంటూ ప్రజలు వెక్కిరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కులం పేరుతో దూషించిన రియల్టర్‌పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు




ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 30) : తప్పుడు పత్రాలు సృష్టించి ప్లాట్ విక్రయించి, మోసం చేస్తావాని అడిగినందుకు ఓ రియల్ వ్యాపారి కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్ప డ్డాడు. దీంతో పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నామోదు చేశారు. మిగతా 3లో

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మే 30) : మండలంలోని బండలేమూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ మల్లిఖార్జున స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భూమి పూజ చేశారు. మిగతా 2లో

సూర్య
www.suryaa.com

శనివారం
31 మే 2025

# భవన నిర్మాణ మేస్త్రీ కుమార్తె వివాహానికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థిక సహాయం

★వివాహానికి హాజరై రూ.21వేల నగదు, మేనమామ కానుకగా పట్టుచీరను బహుకరించిన ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 30): కడ్తాల్ మండల భవన నిర్మాణ మేస్త్రీల సంఘం అధ్యక్షులు బాల్‌రాజ్ కుమార్తె కల్పన వివాహానికి శుక్రవారం కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత , లంబాడహక్కుల పోరాటసమితి ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేస్త్రీ సంఘం అధ్యక్షుడైన బాల్‌రాజ్‌కు తోడ్పాటునిస్తూ తన ట్రస్ట్ ద్వారా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ 21వేల రూపాయల నగదుతో పాటు బాల్‌రాజ్ కుమార్తే కల్పనకు మేనమామ కానుకగా పట్టుచీరను అందజేసి ఆశీర్వదించారు. అదేవిధంగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ కల్పన వివాహానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జర్పుల దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలో ఏ పేదింటి ఆడపడుచుకు వివాహానికి ఇబ్బంది అయిన ఆదుకోవడానికి తన ట్రస్ట్ ఉందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పేదింటి ఆడపడుచు వివాహానికి ఇబ్బంది వస్తే మేనమామగా ఆదుకోవడానికి తానున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఏఎమ్‌సి డైరెక్టర్ లాయక్ ఆలీ, నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, రామచంద్రయ్య, మహేష్ కుమార్‌గౌడ్, సాలె పాండు, పాండు నాయక్, మహేష్ గౌడ్, అంజి, రాజా, జగన్ యాదవ్, శంకర్, శ్రీకాంత్, శ్రీను, వెంకటేష్, శ్రీను నాయక్, వరికుప్పల కృష్ణ, వరికుప్పల వెంకటేష్, బోసు యాదయ్య, వరికుప్పల అంజయ్య, రేవల్లి యాదయ్య, గండికోట నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# గుట్టంపల్లిలో ఘనంగా బొడ్రాయి బోనాలు





జిల్లేడు- చౌదరి గూడెం:( మే 30): మండల పరిధిలోని గుట్టం పల్లి లో ఘనంగా శుక్రవారం నాడు బొడ్రాయి బోనాలు గ్రామ పెద్దలు జరిపారు. గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం బొడ్రాయి ప్రతిష్ఠించిన రని గ్రామ మాజీ ఎం పి టి సి బండి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గూడూరు పెద్ద రాంరెడ్డి లు తెలిపారు. ఈ సంవత్సరం తో మూడు ఏళ్లు నిండిన తర్వాత ఈ బోనాలు జరిపారని వారు తెలిపారు. ఈ బోనాల పండుగ రోజు అన్ని కులాలవారు పాల్గొన్నారని వారు తెలిపారు. మా గ్రామంలో ప్రతి ఏడు జనవరి ఆకరు వారం, సంక్రాంతి నెలలోనే బోనాల పండుగ జరుపుకుంటాము అని రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి పులిమద్ది గోపాల్, బండి గోపాల్, పెదకుర్వ మల్లేష్. కంగారి శ్రీనివాస్ రెడ్డి. టీ గోపాల్ రెడ్డి. ఈరనీ జంగయ్యపి. గణేశ్. శ్రీనివాస్. చిన్నకుర్వ శ్రీనివాస్. వకిల్ మల్లయ్య. శేకర్. ఎస్. శంకరయ్య. నవీన్ గౌడ్. దేవేందర్ గౌడ్. రంజిత్ గౌడ్ జి. గోపాల్ రెడ్డి. గొండ్లల్ల చెంద్రయ్య. అయాబావి మోగులయ్య. అనంతయ్య. సుబ్బులు ( శ్రీనివాస్) జి. సంజీవ రెడ్డి. కె సంజీవరెడ్డి ఎస్. యాదయ్య. జి రాంరెడ్డి వెంకటరెడ్డి. మల్కని శివరములు. కావాలి వెంకట య్యా. సంతోష్. హరి జి నరేందర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలి

-జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ -జనసేవాదళ్ ర్యాలీని విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 30)ః లౌకికప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు జనసేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ అన్నారు. చేవెళ్లలో జరుగుతున్న రాష్ట్రస్థాయి జనసేవాదళ్ శిక్షణ శిబిరం శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీపీఐ పార్టీకి వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడానికి, గుండాయిజం, రౌడియిజం, అమ్మాయిలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు జనసేవాదళ్ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకికప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు అండగా ఉంటామన్నారు. భూకబ్జాదారులను నియంత్రించేందుకు యువ కమ్యూనిస్టులను తయారు చేస్తూ దోపిడి పాలక ప్రభుత్వాలను ఎండగట్టాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి, ఏఐటీయూసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, జనసేవాదళ్ నాయకులు మురళిమోహన్, కరుణకుమార్ తదితరులు ఉన్నారు.

జనసేవాదళ్ ర్యాలీని విజయవంతం చేయాలి

జనసేవాదళ్ రాష్ట్రస్థాయి శిక్షణ ముగింపు సందర్భంగా చేవెళ్లలో నేడు నిర్వహించే ర్యాలీలో సీపీఐ కార్యకర్తలు, జనసేవాదళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్రసమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ప్రభులింగం, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు జంగయ్య, మక్బుల్, అంజయ్య, మీనాక్షి తదితరులు ఉన్నారు.

# ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి రూ. 50లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయ నిర్మాణంలో గ్రామస్థులంతా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగే వెంకటేష్, మహిళా నాయకురాలు గుండెమోని జయమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్, నాయకులు ఎడ్మ నరేందర్ రెడ్డి, చీమల జంగయ్య, రమాకాంత్ రెడ్డి, సొప్పరి యాదయ్య, విక్రమ్ గౌడ్, మురళి, జైపాల్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు గూడు కల్పించండి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా వారు పడుతున్న ఇబ్బందుల గురించి విరలించారు. నలభై ఏళ్లుగా షాద్‌నగర్‌లో నివాసం ఉంటూ పనులు చేసుకుంటూ జివిస్తున్నామని అయినా తమకు ఉండటానికి గూడు లేదని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ జీవితాలు మాత్రం మారడం లేదని వాపోయారు. రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుని చంటిపిల్లలతో జీవనం సాగిస్తున్నామని అవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా అద్దెకు గది తీసుకుని ఉందామన్నా తమకు ఎవ్వరూ ఇండ్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. డబల్‌బెడ్‌రూమ్‌లు కేటాయించి తమ పిల్లల భవిష్యత్‌కు భరోసా కల్పించాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు.

మీ సమస్య తీరుతుంది..నేను అండగా నిలుస్తా - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గత పాలకులు చేసిన తప్పుల కారణంగా మీలాంటి వారు కనీస సౌకర్యాలకు నోచుకోలేక పోయారని, మీ సమస్యను తీర్చి పక్కా నివాసాలు అందించే బాధ్యత తనదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. గతంలో నిర్మించిన డబల్‌బెడ్‌రూమ్‌లకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడంతో అవి వాడుకలోనికి రాలేకపోయాయన్నారు. రోడ్డు, నీటి వసతి, విద్యుత్ సదుపాయం లేనందున వాటి ఏర్పాటుకు ప్రత్యేక నిదులను కేటాయించినట్లు తెలిపారు. మరో నెల వ్యవదిలోపు పేద ప్రజలకు ఇండ్లు అందేలా చ ర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ సరితా యాదగిరి యాదవ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ రైతులు భూసేకరణకు సహకరించాలి : తాసిల్దార్ లలిత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే30) మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములో భాగంగా శుక్రవారం మండలంలోని పోలేపల్లి రైతు వేదికలోతాసిల్దార్ సిహెచ్ లలిత ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ. మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములో భాగంగా గ్రామంలో చేపట్టే భూసేకరణ రైతులు సహకరించాలని ఆమె కోరారు. అదేవిధంగా రైతులతో చర్చించి వారి అభిప్రాయాలను అభ్యంతరాలను, స్వీకరించి. భూ సేకరణ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు సమావేశంలో .ఇరిగేషన్ ఏఈ మహేష్, ఎస్సై వెంకటేష్, గిర్ధవర్, గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కల సాకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల రూపాయలిచ్చి ఇందిరమ్మ ఇళ్ళు కట్టించడం జరుగుతుందని ప్రతి నియోజక వర్గానికి 3వేల 5వంద ఇళ్ళు కెటాయిచి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో పేదింటి కళ సాకారం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌మండల అధ్యాక్షులు చెన్నకేశవులు అన్నారు. మండల పరదిలోని చీపునుంతల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడు వంకురీ నర్సిహ్మా తండ్రి జంగయ్య అను నీరు పేదకు గ్రామ ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందజేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ రఘుపతి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, శ్రీశైలం గౌడ్, స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి, పెంటయ్య, జంగయ్య, మల్లేష్ గౌడ్, చెన్నయ్య, కృష్ణయ్య, రాజు, సాయినాథ్, రామస్వామి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతు గోస.. కొనుగోళ్లలో నిర్లక్ష్యం.. అన్నదాతకు శాపం..



**జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడుతున్న మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**

మొదటిపేజీ తరువాయి... ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన అరకొర కొనుగోలు కేంద్రాలు సక్రమంగా కొనసాగడం లేదని తప్పు పట్టారు.కష్టించి పంటను పండించి..తేమ శాతం లేకుండా చేసేందుకు కల్లాల్లో ఆరబెట్టి స్థానికంగా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి తీసుకెళ్దామంటే.. అక్కడి సిబ్బంది సరిపడా గన్నీ బ్యాగులు లేవని.. అవి వచ్చిన తర్వాతే ఇస్తామని.. అప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయమని అధికారులు అనడం సరికాదన్నారు.మరోవైపు అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఉదయం వరకు ధాన్యాన్ని ఆరబెట్టగా.. సాయంత్రం సమయంలో వర్షంలో తడిసిపోతుండడంతో అన్నదాత పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆయన రైతుల పక్షాన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డిది కేవలం రివ్యూలు తప్ప.. ఆచరణలో ఏమీ లేదన్నారు.ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిది ఒక తీరు.. మంత్రులది మరో తీరు అన్నారు. సీఎం పక్క నియోజకవర్గంలోనే తీరు ఉంటే.. రాష్ట్రవ్యాప్తంగా తీరు ఎలా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం..కల్లాల వద్ద పడిగాపులు.. అధికారులు ఎప్పుడు వస్తారో తెలియదు.. ఎప్పుడు ధాన్యం తరలిస్తారో తెలియనీ పరిస్థితి ఉందన్నారు.కల్లాలోనే మొలకెత్తుతున్న ధాన్యం కుప్పలు.. రైతుల గుండెల్లో కన్నీరు.. తుడిచేదెవరని ఆయన ప్రభుత్వానికి ప్రశ్నించారు.రైతు ఏడ్చిన రాజ్యం..ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదనీ ఆయన గుర్తు చేశారు. బోనస్,మద్దతు ధరకు ఆశపడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెస్తే తడిసి ముద్దయి మొలకెత్తడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కాంటాలు పెట్టకపోవడంతో వర్షాలకు తడిసి మొలకెత్తడం జరుగుతోందన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం తూకంలో కోత విధించొద్దని ఆయన కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ వడ్లను సరైన ధరకి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తా ప్రభుత్వానికి శుభప్రద్ పటేల్ ఘాటుగా హెచ్చరించారు.

# అక్రమ ఇసుక దందాకు అధికారుల అండ దండలు..!

◆ స్థానికులు ప్రశ్నించడంతో దుప్చర్లలో అక్రమ ఇసుక డంపులు సీజ్ ◆ స్థానిక ఎస్సై ఆదేశాలతో పట్టపగలే ట్రాక్టర్లతో అక్రమ ఇసుక తరలింపు..! ◆ వికారాబాద్ ఎస్పీ ఆఫీసు ఆవరణలో నిర్మాణాల పేరుతో ఇసుక డంపులు

**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (మే 30):** బొంరాస్ పేట్ మండలంలో అధికారుల అండ దండలతో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా యథెచ్ఛగా కొనసాగుతుంది. వాల్టా చట్టానికి విరుద్ధంగా పోలీసులు అక్రమార్కులతో చేతులు కలిపి మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆదాయమే ధ్యేయంగా ఇసుక వ్యాపారానికి తెరలేపారు. శుక్రవారం మండల పరిధిలోని దుప్ చర్ల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా వికారాబాద్ జిల్లా ఆఫీసు ఆవరణలో నూతన బిల్డింగు పనులు నడుస్తున్నాయనే పేరుతో స్థానిక ఎస్సై ఆదేశానుసారం దుప్చర్ల గ్రామానికి చెందిన కొందరు ఇసుక వ్యాపారులు దాదాపు 12 నుండి 16 ట్రాక్టర్లతో ఉదయం 8 గంటల నుంచి మహంతి పూర్ చెక్ డ్యాం పరిసర ప్రాంతాల నుంచి గ్రామంలోని బాయన్న గుట్ట దగ్గర డంపు చేస్తున్నారని గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు తహసిల్దార్ పద్మావతికి



సమాచారం అందించారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది తో కలిసి ఆర్ఐ శిరీష గ్రామానికి వెళ్లి పరిశీలించి 52 ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఇసుక డంపులపై వివరణ కోరగా శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదన్నారు. ఈ విషయం పై స్థానిక ఎస్సైని అడగగా వికారాబాద్ లోని ఎస్పీ ఆఫీస్ ఆవరణలో నిర్మాణాల కోసం తరలిస్తున్నట్లు ఎలాంటి



అనుమతులు లేకుండా తరలించడమేంటని తహసిల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పలు ప్రాంతాల్లోని ఇసుక డంపులను సీజ్ చేయడం జరిగిందని, సీజ్ చేసిన ఇసుక డంపులను శనివారం వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. అక్రమ ఇసుక సీజ్ చేయడంతో అదునుగా భావించి రెవెన్యూ అధికారులు గ్రామం నుంచి తిరిగి వెళ్ళిపోయిన తర్వాత కొత్తగా అక్రమ ఇసుక డంపును, జీడి ఒంపు మైసమ్మ ఆలయం వెనక భారీగా ఇసుక డంపు చేశారు. సీజ్ చేసిన ఇసుకను వేలం పాటలో దక్కించుకొని అనుమతులు పొంది అనుమతుల పేరుతో నూతనంగా డంపు చేసిన ఇసుకను సైతం అమ్ముకొని కాసులు కురిపించుకోవచ్చనే ఆలోచనతో ఇసుక డంపులు నిల్వ చేసినట్లు సమాచారం.

# ప్రొసీడింగ్‌లకే పరిమితం

- షాదీ ఖానా నిర్మాణ పనులు చేపట్టాలి
- ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 30):** కొడంగల్ పట్టణంలో శిథిలవస్థలో ఉన్న షాదీ ఖానా (ఉర్దూ ఘర్) నూతన నిర్మాణం కోసం ఆందోళన లు, ధర్నాలు చేస్తే ప్రభుత్వం ప్రొసీడింగ్ జారీ చేయడం తప్ప పనులు చేపట్టక పోవడం సరైంది కాదని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడుకుందని ఆరోపించారు. ముస్లిం, మైనారిటీలకు మెరుగైన జీవన స్థితిగతులను కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యిందని విమర్శించారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిలో వెనకడుగు వేయడంలో ఆంతార్యం ఏంటో



అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా షాదీఖానా శిథిలావస్థలో ఉందని, ఇప్పటికైనా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎండీ.సర్తాజ్ హుస్సేన్, షేక్ రుమన్, ఎండీ. ముర్తజా హుస్సేన్, ఎండీ. అజర్, సయ్యద్ అక్తర్ హుస్సేన్, షేక్ ఆబీద్, ఎండీ. ఖాద్రి, ఎండీ.అమీర్ హుస్సేన్, ఎండీ.ఖాలీద్, ఎండీ.సలీం, ఎండీ.సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి ఉన్నారు.

## కులం పేరుతో దూషించిన రియల్టర్‌పై

# ఎస్సీ ఎస్టీ కేసు నామోదు

మొదటిపేజీ తరువాయి...

సీఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం. రామంతపూర్, ఇందిరానగర్ కు చెందిన పసుల మొగిలయ్య నగరంలోని ఓ హోటల్లో సర్వర్గా పనిచేస్తుంటాడు. ఘట్‌కేసర్ మండలం, నారపల్లి, బాబానగర్‌కు చెందిన చెరుకు శివారెడ్డిని ప్లాట్ కోసం సంప్రదించాడు. అతను కొర్రెముల సర్వేనెంబర్ లు 740/ పార్ట్, 741/పార్ట్, 742/పార్టులలోని ప్లాట్ నెంబర్ 1275గల వంద గజాల స్థలాన్ని 2019 ఫిబ్రవరి 5న శివారెడ్డి మధ్యవర్తిత్వం వహించి కటుకూరి ప్రభాకర్ రెడ్డి ద్వారా మొగులయ్యకు నారపల్లి సబరిజిస్ట్రార్ కార్యాలయంలో(డాక్యుమెంట్ నెంబర్ 1308/2019) రిజిస్ట్రేషన్ చేయించాడు. కటుకూరి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ఏకశీలనగర్ లో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రిమాండ్ కు వెళ్ళినట్లు వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలను చదివి, తన ప్లాటుకు సంబంధించిన ఈసీలు, సీసీ కాపీలు తీయగా మోసపోయానని తెలుసుకున్నాడు. దీంతో తప్పుడు పత్రాలు సృష్టించి తనకు శివారెడ్డి ప్లాట్ విక్రయించాడని తెలుసుకోని భార్య, స్నేహితుడు కృష్ణారెడ్డితో కలిసి నిలదీశాడు. శివారెడ్డి మొగులయ్య అతని భార్యను అసభ్యకర పదజాలంతో కులం పేరుతో దూషించారని తెలిపాడు. నాకు పోలీసులు, రాజకీయ నాయకులు, అధికారులు తెలుసు నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకోనని భార్య భర్తలను అక్కడి నుంచి పంపించాడు. దీంతో బాధితులు పోచారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చెరుకు శివారెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# తాండూరులో జరిగిన వివిధ శుభ కార్యల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

**నూతన వదు వరులను ఆశీర్వాదించిన బుయ్యని**



**తాండూరు మేజర్ న్యూస్ :(మే 30)**

తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్బీ ఓ ఎల్ ఫ్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తాండూరు టౌన్ లో శుక్రవారం నాడు జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. పలువురు నేతలు, తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని పలు పంక్షన్ హాల్స్ లల్లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు. శ్రీనివాస్ రెడ్డి వెంట భద్రేశ్వర స్వామి టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ నేతలు వికాస్ జ్యోషి, తదితరులు ఉన్నారు.

# శ్రీ రామ మందిరం పునః నిర్మాణం చేయడం మంచి శుభపరిణామం

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి**



తాండూరు మేజర్ న్యూస్ :(మే 30)తాండూరు పట్టణంలోని ఇందిరా నగర్ లో గల శ్రీరామ మందిరం పునః నిర్మాణం కు శ్రీకారం చుట్టడం మంచి పరిణామం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు జరిగిన పునః నిర్మాణం కార్యక్రమం లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీరామ మందిరం పునః నిర్మాణం కు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు నర్సిములు, ప్రభాకర్ గౌడ్, ఉదయ్ భాస్కర్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, అంజిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# అంకితభావంతో పాటు సత్తా, సామర్థ్యం కలిగినవారికే కాంగ్రెస్ అధ్యక్ష పగ్గాలు

## మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్ష ఎంపికలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేనారెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 30): కాంగ్రెస్ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు శివసేనారెడ్డి అన్నారు. గ్రామస్థాయి మొదలు మండల, బ్లాక్, జిల్లా స్థాయి వరకు సత్తా, సమర్థత ఉన్నవారికే పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబిఏ గార్డెన్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పరిశీలకులు దారాసింగ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాడెమోని దశపతిగౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌లు, సింగిల్‌విండో, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్లు పాల్గొన్న సమావేశంలో శివసేనారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కాంగ్రెస్‌ను పటిష్ట పరిచేందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గె, అగ్రనేత రాహుల్‌గాంధీల మార్గదర్శకాల మేరకు తెలంగాణలో బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షుల ఎంపిక జరుగుతున్నదని, ఇందుకుగాను అధ్యక్ష బాధ్యతల పట్ల ఆసక్తితో పాటు పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తిచేసే సామర్థ్యం, సత్తా కలిగి ఉన్నవారికే అవకాశం దక్కుతుందన్నారు. బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలకు ఆసక్తి గలిగినవారు ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకోవడంతో పాటు ఆఫ్‌లైన్ ద్వారా తమ దరకాస్తులను జూన్ 1లోగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేస్తే వాటిని డిసిసి పంపడం, అనంతరం టిపిసిసికి పంపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దరకాస్తు చేసుకున్నవారు కాంగ్రెస్‌కు అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని శివసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్,అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలగోని వెంకటయ్యగౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు జల్ల రమేష్‌గౌడ్, ఉడుతల యాదయ్యగౌడ్, సంపత్, ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షులు జటావత్ లాలునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుతల వెంకటయ్యగౌడ్, కూకుట్ల జంగయ్య, నేనావత్ బాలునాయక్, నేనావత్ హరిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సిసి కెమరాలు ప్రారంభం





శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (మే 30): మణికొండ మున్సిపల్ లోని మండల పరిషత్ పాఠశాలలో పిఎం శ్రీ నిధులతో మంజూరు అయిన సిసి కెమరాలను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సిసి కెమరాల వలన విద్యార్థుల నడవడికలను గమనించి వారిని సరియైన మార్గంలో నడిపించవచ్చని అన్నారు. ఇలాంటి టెక్నాలజి ని ఉపయోగించుకుంటూ ప్రభుత్వ పాఠశాలలను ముందుకు తీసుకెళ్లవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరధ్ నాయక్ తోపా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణకు చర్యలు

## -కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 30): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణలో ప్రజలు భాగస్వాములు కావాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. కార్పోరేషన్‌లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్‌లోని సన్ సిటీ, 15 వ డివిజన్‌లో రఘురాంనగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ, పీరంచెరువు ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో రోడ్లపై చెత్త వేయకూడదన్నారు. పారిశుద్ధ్య ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. కేవలం ప్రజలు ఆటోవాలాలకు మాత్రమే చెత్తను అందించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు వెంకటేష్, లక్ష్మీనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత

## -ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 30) : ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీదశావతార సాహితి శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాజగోపురం కలశ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. భగవంతుడుని స్మరించుకుంటే మనస్సు ప్రశాంతతో పాటు శుభాలు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు అనూషసత్తయ్యగౌడ్, రాములు, గ్రామస్తులు, భక్తులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన బీహార్ ప్రజా ప్రతినిధులు

## ★ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరించిన ఎంపీడీవో సరిత






కందుకూరు, మేజర్‌న్యూస్( మే 30): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల క్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను బీహార్ రాష్ట్రం నుండి వచ్చిన126 మంది ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణకు వచ్చి కందుకూరు మండలంలోని ముచ్చర్ల, దాసర్లపల్లి గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులను ఎంపీడీవో సరితను అడిగి తెలుసుకున్నారు. స్మశాన వాటిక, కంపోస్ట్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, గ్రామ పంచాయతీ భవనం, ప్రాథమిక పాఠశాల,ఫౌల్ట్రి షెడ్, దాసర్లపల్లి ఫామ్ పాండుల చేపట్టిన పనులను పరిశీలించారు. గ్రామ పంచాయతీకి నిధులు సమకూరుతున్నాయి, ఇంటి పన్నుల వసూలు చేసే విధానం గురించి అడిగారు. కేంద్ర,రాష్ట్రాల నిధులు ఎలా వినియోగించుకుంటున్నారని ప్రజా ప్రతినిధులు అడిగారు. కార్యక్రమంలో ఎంపీవో గీత,ఏపీడీ చరణ్, ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ ప్యాకల్టీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఇంద్రసేనారెడ్డి, మహేష్, ఈశ్వరి, రాజేష్, పీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 30): జూన్ 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం అంగవాడీ టీచర్లతో నేదునూరు సెక్టార్‌లో సమావేశంలో పాల్గొన్నారు. సమ్మెకు 39 జాతీయ కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడి అవలింభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సమ్మెను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కార్మిక సంఘం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, కవిత,షాజహాన్, అనిత, గోవిందమ్మ తదిత రులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాను నివారించడానికి

# జిల్లాలో పది చెక్ పోస్టుల ఏర్పాటు...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 30):** బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఆవులు, ఎద్దులు, కోడె దూడల అక్రమ రవాణా నివారించడానికి జిల్లాలో పది చెక్ పోస్టులను అధికారులు ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగ జూన్ ఏడో తేదీన ఉంది. పండుగను దృష్టిలో ఉంచుకుని అక్రమంగా పశువులను తరలించకుండా ఉండేందుకు జిల్లాలో చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. పోలీస్, పశు సంవర్ధక, పశు వైద్య శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్టులలో విధులు నిర్వహిస్తారు. చెక్పోస్టుల గుండా ప్రయాణించే ఆవులు, ఎద్దులు, కోడే దూడల వివరాలను అధికారులు సంయుక్తంగా పరిశీలిస్తారు. పశువులను తరలించే వాహనం, వాహన డ్రైవర్ వివరాలు, కొన్న వారి, అమ్మిన వారి వివరాలు, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకువెళుతారనే అన్ని విషయాలను క్షుణ్ణంగా చెక్పోస్టులలో విధులలో ఉన్న అధికారులు పరిశీలిస్తారు. వికారాబాద్ జిల్లాలో జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి, ధారూర్, మోమిన్పేట, అంగడి చిట్టంపల్లి, రాఘవపూర్, ఇందర్చేడ్, కోత్లాపూర్, రావులపల్లి, అంతారం గేట్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా అనుమతి పత్రాలు లేకుండా పశువులను తరలిస్తే జిల్లాలోని తాండూర్లో ఉన్న గోశాల సేవా సమితి, పరిగిలోని గోవర్ధన గిరి గోశాల, నవాబుపేటలో ఉన్న స్వామిజీ గోశాలలకు తరలించడం జరుగుతుందని వికారాబాద్ వెటర్నరీ ఏరియా ఆసుపత్రి సహాయ సంచాలకుడు డాక్టర్ పూర్ణచంద్రరావు శుక్రవారం మీడియాతో చెప్పారు. ఒక్కో చెక్ పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఉంటుందని తెలిపారు. ఉదయం, నైట్ డ్యూటీ డాక్టర్లను ఇప్పటికే డాక్టర్లను నియమించామని వారు వివరించారు. వాహనాలను తనిఖీ చేసే సమయంలో సమన్వయంతో వ్యవహరించాలని చెక్పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి తెలియజేసినట్లు చెప్పారు.






# సమయపాలన తప్పనిసరి

- జూన్ 1 నుంచి మూడు నెలల బియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (మే 30):** రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పంపిణీ ప్రక్రియను సమయపాలనతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ కార్యక్రమం కింద, జూన్, జూలై, ఆగస్టు నెలల సరుకులను లబ్ధిదారులకు జూన్ 1వ తేదీ నుంచి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలోని 618 రేషన్ షాపులకు మొత్తం 32,933.198 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించారని పేర్కొన్నారు.

**స్టాక్ నిల్వలపై కఠిన నిఘా**

ఒక్కసారిగా మూడు నెలల సరుకును పంపిణీ చేయనున్న నేపథ్యంలో, ప్రతి షాపులో తగినంత స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్టాక్ 50 శాతం మిగిలినప్పుడే గోదాములకు ఆర్డర్ ఇవ్వాలనీ, బియ్యం కొరత ఏర్పడకుండా ముందుగానే అనుసంధానం చేయాలన్నారు.

**పంపిణీలో జాప్యం లేకుండా చూడాలి**

స్టేజీ-1 కాంట్రాక్టర్లు మండల స్థాయి స్టాక్ పాయింట్ల నుంచి షాపులకు సరుకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని, స్టేజీ-2 కాంట్రాక్టర్లు గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం సమయానికి తరలించే బాధ్యతను నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

**లబ్ధిదారులకు అవసరమైన సౌకర్యాలు**

పంపిణీ సమయంలో రద్దీ అధికంగా ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, రేషన్ షాపుల్లో త్రాగునీరు, నీడ, ఆశ్రయం వంటి వసతులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో పంపిణీ సాగాలన్నారు.

**రోజువారీ నివేదికలు తప్పనిసరి**

ప్రతి రోజు షాపులకు వచ్చిన స్టాక్, పంపిణీ చేసిన బియ్యం వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు నివేదించాలి. సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**"సమన్వయమే విజయానికి దారి"**

అధికారులు, డీలర్లు, కాంట్రాక్టర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఈ కార్యక్రమాన్ని ప్రజల మన్ననలు పొందేలా విజయవంతంగా నిర్వ హించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎం సుగుణబాయి, డీఎస్ఓ శ్రీనివాసరెడ్డి, సివిల్ సప్లై డిప్యూటీలు శ్రీనయ్య, శ్రీపాల్, ఎయస్ఓలు సంధ్య, కళ్యాణ్, రేషన్ డీలర్లు, స్టేజీ-1, స్టేజీ-2 కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి ట్రస్టు కృషి

## - ట్రస్టు చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్



**ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 30) :** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ ఆంజనేయ షిరిడి సాయి అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి ట్రస్టు నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆలయం ఆవరణలో విలేకర్లతో మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి చారిటేబుల్ ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రస్టులో చైర్మన్ గా తను ట్రేజరర్ బాలగోని వెంకటేష్ గౌడ్, ట్రస్టు సభ్యులుగా ఉదారి సుదర్శన్, నానావత్ రాజా, బాలగోని సాయిరాజ్ లు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ట్రస్టు ఆలయం మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## ఎస్బి ఆసుపత్రిని ప్రారంభించిన

# మండల అధ్యక్షుడు అశోక్ కుమార్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (మే 30):**
చౌడాపూర్ మండల కేం ద్రంలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరుపేద ప్రజల కు మెరుగైన వైద్య సేవ లు అందించడానికి నూ తన ఎస్బి ప్రథమ చికిత్స కేంద్రాన్ని రెబ్బన్ కటింగ్ చేసి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు ప్రారంభించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,ఈడిగి యాదయ్య,మణికంఠ,ఖాజా పాషా, డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో డ్రైవర్, క్లీనర్ పోస్టుల భర్తీ

## హెచ్ఐవి/ఎయిడ్స్ కార్యక్రమం కింద ఔట్సోర్సింగ్ ద్వారా నియామక ప్రక్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 30):**
మేడ్చల్ జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ కార్యక్రమం కింద డ్రైవర్, క్లీనర్ పోస్టులను ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్, నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ మరియు జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాల మేరకు ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నారు.ఈ సందర్భంగా ఓ ప్రకటన లో శుక్రవారం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, డ్రైవర్ (ఒకటి), క్లీనర్ (ఒకటి) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు 2025 జూన్ 3వ తేదీ నుంచి జిల్లా అధికారిక వెబ్సైట్ https:medchal-malkajgiri.telangana.gov.in%నుండి దరఖాస్తు ఫారమ్, అర్హత ప్రమాణాలు, అనుభవ వివరాలు, ఇతర సూచనలను డౌన్లోడ్ చేసుకోవచ్చు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జారీ చేసిన మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి, అవసరమైన డాక్యుమెంట్లతో కూడిన పూర్తి సమాచారాన్ని సమర్పించాల్సి ఉంటుంది. అనుభవం, అర్హతలను అనుసరించి అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

### లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (మే 30) : పేదల సొంతింటి నిర్మాణ కల కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందని మాజీ సర్పంచ్ పెర్క వినోద మూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులతో కలిసి గ్రామ కాంగ్రెస్ నాయకులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, కుమార్ యాదవ్, పెర్క శ్రీకాంత్, పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బూరుగు లింగం యాదవ్, మాజీ వార్డు సభ్యులు బూరుగు ఐలేష్ యాదవ్, నాయకులు అశోక్ గౌడ్, పంతంగి కిష్టయ్య, గ్రామస్థులు పరమేష్, ప్రభాకర్, వీరయ్య, దంచుక బిక్షపతి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 30) : చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పామెన వార్డును సందర్శించి వార్డులో నెలకొన్న సమస్యలను గ్రామ మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని సూచించారు. వార్డు కార్యాలయంకు వచ్చిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌ను మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి శాలువతో సన్మానించారు.

## టిపిసిసి డిలిమిటేషన్ కమిటి చైర్మన్‌కు కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడి సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 30): ఆలిండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి టిపిసిసి డిలిమిటే షన్ కమిటి చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆదివాసీ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు జఠావత్ లాలునాయక్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీసెల్ సీనియర్ నేతలు నేనావత్ బాలునాయక్, నేనావత్ హరిలాల్ నాయక్‌లతో కలిసి జఠావత్ లాలునాయక్ వంశీచంద్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతంలో భాగంగా ఆలిండియా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్, అడ్వైజరీ కమిటి, డిలిమిటేషన్, రాజ్యాంగ పరిరక్షణ, పార్టీ క్రమశిక్షణ కమిటిలను ఏర్పాటుచేయగా కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ వంశీచంద్‌రెడ్డికి టిపిసిసి డిలిమిటేషన్ కమిటి చైర్మన్‌గా అవకాశం దక్కడం ఆనందకరమని లాలునాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు కడ్తాల్ ఎంబిఏ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వంశీచంద్‌రెడ్డిని వారు సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు లాలునాయక్ వివరించారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పథకంపై రైతులకు అవగాహన





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 30): మాడ్గుల మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో వికసిత్ కృషిసంకల్ప అభియాన్ పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోదనా సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు హాజరై రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతికత, అధిక లాభం చేకూరే ఉద్యానవన పంట, రోబోటిక్, ఆటోమేషన్ లను వ్యవసాయంలో ఎలా ఉపయోగిస్తున్నారో తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులు తమ పొలంలో భూసారపరీక్షలు చేయించుకొని, మట్టిలో ఉన్న పోషకాలను తెలుసుకోవాలని తద్వారా ఎరువుల సమతుల్యత గురించి తెలిపారు. అంతేగాకుండ పశువులు, వాటికి సోకే జబ్బులు, వివిధ రకాల గడ్డి జాతులు వాటి పోషకవిలువలను గురించి రైతులకు కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్.నాగార్జున కుమార్, డాక్టర్ భార్గవి, డాక్టర్ ప్రియా, డాక్టర్ సుధీర్,డాక్టర్ విజయ కుమార్, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ దిలీప్, మండల వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి, వ్యవసాయ విస్తరణాధికారులు జ్యోత్స్న, రాజేష్‌నాయక్, దుర్గా ప్రసన్న, భార్గవి, ప్రియాంక, నవ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతులు పంటల సాగులో మెళకువలు పాటించాలి

### ★తాళ్ళగూడలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త సుకుమార్




నందిగామ, మేజర్‌న్యూస్ (మే 30): మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులంతా పంటల సాగులో మెళకువలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త సుకుమార్ కోరారు. వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తే రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ఆయన తెలిపారు. నందిగామ మండలం తాళ్ళగూడలో శుక్రవారం మండల వ్యవసాయశాఖ అధికారి పి. రామశివరావు ఆధ్వర్యంలో రైతుముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమానికి వ్యవసాయ శాస్త్రవేత్త సుకుమార్ ముఖ్య అతిధిగా హాజరై పంటల సాగు, విత్తనాల ఎంపిక, ఎరువులు, పురుగుమందుల వాడకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు అవసరమైన యూరియాను మాత్రమే వాడాలని, డిఏపిని అడుగుమందుగానే వాడాలని సూచించారు. వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయశాఖ ద్వారా అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే రైతులు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని శాస్త్రవేత్త సుకుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ టీచింగ్ అసోసియేట్ డాక్టర్ స్నేహలత, వ్యవసాయ విస్తరణాధికారి రవి, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థినీ మమత, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు విధిగా బిల్లులు ఇవ్వాలి : ఏవో శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( మే 30) విత్తన దుకాణాలలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు డీలర్లు విధిగా బిల్లులు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆమనగల్లు మండలంలోని విత్తన లైసెన్స్ దుకాణాలను తనఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో నిల్వ ఉన్న వివిధ రకాల పత్తి విత్తనాలను పరిశీలించి వాటి తయారీ కంపెనీల లైసెన్స్ కాపీలను పరిశీలించి విత్తన కంపెనీల వివరాలను సేకరించారు. అనంతరం దుకాణాలలో విక్ర యానికి సిద్ధంగా ఉన్న విత్తనాల నమూనాలను సేకరించి వాటిని పరిశీలన నిమిత్తం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని ల్యాబ్ కు పంపించారు.



# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఓ యువకుడు ఉరి వేసుకొని బలవన్మరణం



యాచారం మేజర్ న్యూస్(మే 30): అర్హుడనైన తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి మరణించిన సంఘటన యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు వివరాలు ఇలా ఉన్నాయి... దొడ్డి అశోక్(46) నివాస స్థలం చింతపట్ల గ్రామం, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా నివాసి, అశోక్ కి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో జీవనం గడుపుతున్నాడు. ఇద్దరు ఆడపిల్లలు పదవ తరగతి ఉత్తీర్ణులు అయినారు, మూడో కూతురు ఏడవ తరగతి చదువుతున్నది. ప్లంబర్ గా పనిచేస్తూ కుటుంబ బాధ్యత నిర్వహిస్తున్న అశోక్ ఎన్నో ఆశలతో తనకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశించి ప్రభుత్వంపై నమ్మకం కుదుర్చుకున్నాడు. ఫస్ట్ విడతలో తన పేరు రావడంతో సంతృప్తి పొందిన అశోక్, ఇల్లుసాంక్షన్ అయిన లిస్టులో తన పేరు లేకపోవడంతో మనస్థాపానికి గురై , అధికారులను అర్థించినా లాభం లేకపోవడంతో మనస్థాపానికి గురి అయి, తన అర చేతి మీద తన మరణానికి కారణం ఇందిరమ్మ ఇల్లు అని రాసుకొని మరణించాడని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తన మరణానికి కారణం ఇందిరమ్మ ఇల్లుగా నిర్ధారించారు.

# నేత్రపర్వంగా ఎల్లమ్మ జాతర

▸ భక్తులతో కిటకిటలాడిన దేవాలయం ▸ రథోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 'సిడే' ▸ ప్రత్యేక పూజలు చేసిన కర్ణాటక మాజీ మంత్రి ▸ తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహార్ రెడ్డి ▸ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం రమేష్ మహారాజ్



**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే**

**తాండూరు రూరల్, జూన్ 30 :** సత్యదేవతగా పేరొందిన కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. అమ్మవారిని గర్భగుడిలో ప్రత్యేకంగా అలంకరించారు. నెలరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం, సిడే కార్యక్రమాలు మూడో శుక్రవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, బోనాలు, పల్లకి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం రమేష్ మహారాజ్ కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబవల్లి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరోత్సవాల్లో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే సిడే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిడే కార్యక్రమాన్ని కొత్లాపూర్ గ్రామానికి చెందిన ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సందీపరెడ్డి, ఈవో శేఖర్‌గౌడ్, జైదీపరెడ్డి, ప్రదీపరెడ్డి,మాజీ సర్పంచ్ సాయిలు, కోతి గోపాల్ ఆధ్వర్యంలో ముందుగా గర్భగుడిలో కొలువుదీరిన ఎల్లమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకొచ్చి రథంపైకి ఎక్కించారు. అనంతరం భక్తులు సిడేను లాగుతూ ముందు వెళ్తుండగా, వెనకనుంచి రథాన్ని లాగారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు బైండ్ల రాజు, బాలయ్యగౌడ్, లాల్య నాయక్, చెవిటి లక్ష్మి, ఈశ్వరమ్మ, పెద్దింటి శాంతమ్మ మాజీ డైరెక్టర్లు సురేషకుమార్, లక్ష్మీ, మొగులప్ప, బోయిని పద్మ, శామల, బసిరెడ్డి, రాందాస్, రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎస్పై విట్టల్ రెడ్డి రమేష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్య నాగప్ప, ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటులో పర్యవేక్షించారు. కర్ణాటక రాష్ట్రం, చించోళి, గుల్బర్గా, నిడుగుందె, హుమ్నాబాద్, మన్నెకేళితో పాటు మహారాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్, కోస్గి, మద్దూర్, రంగారెడ్డి జిల్లా పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు. భక్తులతో దేవాలయ ప్రాంగణమంతా కిక్కిరిసింది.







## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు...

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్



**శామీర్ పేట,మేజర్ న్యూస్,( మే30):**
అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ అన్నారు. శుక్రవారం పొన్నల్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇద్దరి లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ఇంకా అర్హులైన లబ్ధిదారులు గుర్తించి వారికి లబ్ధి చేకూరేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కే.కృష్ణ, మేడబోయిన రమేష్, బత్తిని నర్సింగ్ రావు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ చంద్రశేఖర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కమిషనర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 30):**
అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ను శుక్రవారం అలియాబాద్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు బండి రాంరెడ్డి, గాదె వెంకటేష్, ముద్దాపురం కృష్ణ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, వినోద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## లింగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**నవాబ్ మేజర్ న్యూస్ (మే 30):**
నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. మొదటి విడుత ఇండ్లు వచ్చిన వారు వెంటనే నిర్మాణం చేపట్టే పూర్తి చేసే విధంగా చూసుకోవాలని అన్నారు. నాలుగు విడతల డబ్బులు వేస్తారు. అని అన్నారు. అందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పరమేశ్వర్,మాజీ సర్పంచి నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందడ నాగిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, లింగంపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ae, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కుమార్ యాదవ్,శ్రీనివాస్,ఎం వెంకటయ్య, గ్రామస్తులు నర్సింలు, ch.కిష్టయ్య, కాంతి రాములు,రమేష్,సిహెచ్ జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కుటిల రాజకీయాలతో అర్హులైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల

# లబ్ధిదారులకు అన్యాయం చేయవద్దు



**బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 30) : అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని ప్రతాప్ సింగారం గ్రామానికి చెందిన కొంత మంది మహిళలు గ్రామ పంచాయితీ ముందు ఆంధోళన వ్యక్తం చేశారు. అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వస్తాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్ సింగారంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరవాసుల కోసం ప్రతాప్ సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో స్థానికులకు 10 శాతం ఇళ్లు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండ గ్రామస్తుల కోసం ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 90 ఇళ్లను నిర్మించారని గుర్తుచేశారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విచారణ జరుగుతుందని, అర్హులందరికి ఇళ్లు వస్తాయని తెలిపారు. స్థానిక కోటా కింద 208 ఇళ్లు రావాల్సి ఉందని. ఎవరు ఆందోళన చెందొద్దని, గ్రామస్తుల కోసం సుధీర్ రెడ్డి పాటుపడుతుంటే కావాలనే ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వాపోయారు. నాడు మంత్రి పదవిలో ఉన్న మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ స్థానిక కోటా కింద 208 ఇళ్లను ఎందుకు మంజురూ చేయలేదని ప్రశ్నించారు. నోరు అదుపులో పెట్టుకోని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని, లేదంటే ప్రజలు తిరుగబడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నత్తి కృష్ణ, బద్దం కుమార్, అబేదా బేగం, పాముకుట్ల ప్రభాక్టర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జోగు జంగమ్మ, రాజు, గ్యార సురేష్, చంద్రమౌళి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 30 ):** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ క్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణ కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదికను పూలతో అందంగా అలంకరిం చేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు, నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ, గ్రామ పంచాయతీ అధికారులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓకు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అదనపు ఎస్పీ టి.వి.హనుమంత్ రావు, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలి



**యాచారం, మేజర్ న్యూస్ (మే30):** ఆగ్రో రైతు సేవ కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని సదరు ప్రొపరేటర్స్ రైతులను విన్నవించుకున్నారు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్ర -2 మాల్ ప్రోపరేటర్ శంకర్ శుక్రవారం సూర్య న్యూస్‌తో మాట్లాడుతూ... నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు, యూరియాలు తమ వద్ద లభిస్తున్నాయని, రైతులు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని, మంచి దిగుబడిని పొందాలని అన్నారు. రైతు సంక్షేమమే తమ సంక్షేమంగా రైతు ఆగ్రోస్ ప్రొపరేటర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడతామని తెలిపారు.

# ఎమ్మెల్యే వాహనాన్ని డీకొన్న కారు తృటిలో తప్పిన ప్రమాదం





**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 30):** మక్తల్ ఎమ్మెల్యే వాహనాన్ని కారు డీకొన్న సంఘటన శుక్రవారం షాద్‌నగర్ టోల్‌ప్లాజా సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మక్తల ఎమ్మెల్యే శ్రీహరి హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్‌కు వెలుతుండగా రాయికల్ టోల్‌ప్లాజా వద్ద అతను ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనాన్ని కారు డీకొట్టింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే శ్రీహరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా అజాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌పై షాద్‌నగర్ పోలసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి

**- జిల్లా విద్యాధికారి జి. రేణుక దేవి**





**వికారాబాద్ జిల్లా ప్రతిని మేజర్ న్యూస్ ( మే 30 ):**
మానవ అక్రమ రవాణా అరికట్టడానికి ఉపాధ్యాయులు ప్రజలను చైతన్య పరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి రేణుక దేవి తెలిపారు. తేది: 30.05.2025 నాడు జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు మానవ అక్రమ రవాణా పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సమాజ భాగస్వాములై మానవ అక్రమ రవాణా అరికట్టడంలో తమ వంతు పాత్ర వహించాలన్నారు. మనుషుల అక్రమ రవాణా నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములైనప్పుడే దీనిని సమూలంగా నిర్వహించవచ్చు అని అన్నారు. మానవ అక్రమ రవాణా జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100, 181, 1930 సైబర్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ రిసోర్స్ పర్సన్ శ్రీకాంత్, సుప్రియ మరియు GCEO శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గూడులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**కందుకూరు, మేజర్‌న్యూస్(మే30):** నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంగా తీసువచ్చిందని మార్కెట్‌కమిటీ చెర్మన్ సబావత్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు అన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలోని పెద్దమ్మ తండ,బంజర్‌గడ్డ తండా ఇళ్ళ నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నివాసాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పథకం అండగా ఉంటుందని, ఆర్థిక స్థోమత లేని పేదలకు అండగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని యన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు సీఎం రేవంత్‌రెడ్డి,మహేశ్వరం నియెజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆనేగౌని పాండు గౌడ్, సుమన్ నాయక్, సంతోష్, బుక్క పాండుగారెడ్డి,మహేష్, లబ్దిరులకు పాల్గొరు.

# తాండూరు టౌన్‌లో అక్రమంగా వేసిన నిర్మాణాలు తొలగింపు

## అక్రమాలకు కళ్ళేం వేసిన మున్సిపల్ అధికారులు



**తాండూరు మేజర్ న్యూస్ (మే 30)**
తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గమైన ఇందిరా చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ ప్రాంతం వరకు రోడ్ కు ముందు భాగంలో అడ్డంగా వేసిన రేకుల షెడ్ లు, ఇతర నిర్మాణాలను మున్సిపల్ అధికారులు శుక్రవారం నాడు తొలగించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పోలీస్‌ల సహకారంతో అక్రమ షెడ్డు నిర్మాణాలు తొలగించారు తాండూరు టౌన్ మీదిగా జాతీయ రోడ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే ఇంతకు ముందే రోడ్డుకు ఇరువైపులా భారీగా సైడ్ డ్రైన్ ను నిర్మించారు. నిర్మించిన సైడ్ డ్రైన్ ను ఆక్రమించుకొని చాలా మంది దుకాణల దారులు, దుకాణం ముందు వైపు రోడ్ మీదికి అక్రమంగా రేకుల షెడ్స్ వేశారు. దింతో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడంతో అక్రమ షెడ్స్‌ను తొలగించారు. జేసీబీ యంత్రాల తో తొలగించారు. వ్యాపారులు మాత్రం కన్నెరచేశారు. మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీస్ లు ఇవ్వకుండా షెడ్ లు తొలగించడం ఏమిటీ అని వాగ్వివా దానికి దిగారు. పోలీస్ లు జోక్యం చేసుకొని సర్ది చెప్పారు.

# ఆధిపత్యంతో పెరుగుతున్న విడాకుల కేసులు

- కానరాని పెద్దమనుషులు !
- భర్తను అనుసరించే వారెవరు..?
- అవగాహన లేకపోవడం వల్లే కాపురాలు విచ్ఛిన్నం : చెరువుకొమ్ము కృష్ణ గౌడ్, మేడ్చల్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 30) :** దంపతుల మధ్య ఏదైనా సమస్య వస్తే పెద్ద మనుషులు జోక్యం చేసుకొని 50 ఏండ్ల క్రితం వరకు పంచాయతీ చేసేవారు. కాపురాలు నిలబెట్టేవారు. అప్పటి స్త్రీలకు చదువు తక్కువ ఉండడంతో సమస్యలు ఉన్నా సర్దుకుని పోయేవారు. పైగా ఉమ్మడి కాపురాలు ఉండడంతో అన్నింటిలో సర్దుకుని దంపతులు జీవితాలు సాగించేవారు. నేటి ఆధునిక యుగంలో ఉమ్మడి కాపురాలు విచ్చిన్నమయ్యాయి. పెళ్లి అవగానే సొంతంగా కాపురాలు మొదలు పెట్టమని పేచిపెడుతున్నారు. సిటీ జీవితానికి అలవాటు పడ్డారు. ఆర్థిక స్వేచ్ఛ ఎక్కువ అవ్వడంతో పెద్ద మనుషుల, తల్లిదండ్రుల మాటలు పెడచెవిన పెడుతున్నారు. తాము చెప్పిందే వినాలనే ధోరణి దంపతుల మధ్య పెరిగిపోయింది. ఫలితంగా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. పెద్ద మనుషుల మాట వినే వారు లేరు. ప్రస్తుత కాలంలో పెద్ద మనుషులు కనిపించడం లేదు. అనుభవం కలిగిన న్యాయవాదుల మాటా దంపతుల మధ్య ఏర్పడిన బీటలకు కౌన్సిలింగ్ చేస్తున్నారు. అక్కడ కూడా పెద్దల మాట దంపతులు వినడం లేదు. పెద్దమనుషులు, న్యాయవాదుల మాట వినక దంపతుల కాపురాలు ముల్లబాటలు అవుతున్నాయి.

**భర్తను అనుసరించే వారెవరు :**

నేటి కాలంలో భర్తను అనుసరించడం తక్కువైపోయింది. గతంలో భర్త మీద డిపెండు అవడంతో కాపురాలు సవ్యంగా సాగేవి. ప్రస్తుతం సైతం కొన్ని కుటుంబాలలో భర్తనే కుటుంబ పెద్దగా వ్యవహరిస్తూ అష్ట కష్టాలు పడి కుటుంబాన్ని పోషిస్తున్న భర్తను ప్రేమించాల్సిన భార్య తన కుటుంబ సభ్యుల మాటలు వింటూ భర్తను హింసిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలా భర్తను మానసికంగా హింసిస్తున్న భార్యల విషయంపై కొంతమంది తన పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో అని ఆలోచిస్తూ సైలెంట్ గా ఉంటే, మరి కొంతమంది దేనికైనా సై అంటూ కొంతమంది భర్త స్థానంలో ఉన్నవారు ముందడుగు వేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతిక కాలంలో భర్తతో పాటు భార్యకు ఆర్థిక స్వేచ్ఛ పెరగడంతో భర్తను అనుసరించే వాళ్ళు తక్కువ అయిపోయారు. భర్త ఒక మాట అంటే పడే పరిస్థితి లేదు. పెద్ద మనుషుల మాట వినేవాళ్ళు లేరు. భర్త మీద డిపెండెన్స్ తగ్గిపోయింది. ఆర్థిక స్వాతంత్రం ఎక్కువయింది. చదువుతో విజ్ఞానం పెరిగే ఒంటరి జీవితాలకు అలవాటు పడుతున్నారు. విడాకుల కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్న పట్టించుకున్న వారు లేరు. మండల వ్యాప్తంగా మహిళల్లో ఎడ్యుకేషన్ పెరిగిపోయింది. డ్వాక్రా ద్వారా మహిళల ఆర్థిక శక్తి మెరుగైంది. ఫైనాన్సు సమస్యతో దంపతుల మధ్య విభేదాలు ఎక్కువయ్యాయి. నేటి జీవన విధానంలో మూడు రకాల వర్గాలు ఉన్నారు. ఇక మధ్యతరగతి కుటుంబాల విషయానికొస్తే సంపాదన, ఆస్తి ఉన్న వాళ్లకే అమ్మాయిలను ఇచ్చి వివాహం చేస్తున్నారు. భర్త అర్ధాంతరంగా పోయిన భర్త ఆస్తి మీద పిల్లల జీవనాన్ని మహిళలు సాగదీస్తున్నారు. రిచ్ ఫ్యామిలీలో సోషల్ స్టేటస్ మెయింటైన్ చేస్తూ భర్త మాట వినినితత్వం పెరిగిపోయింది. నిర్లక్ష్యంగా కాపురాలను చెడగొట్టుకుంటున్నారు. భార్యాభర్తల మధ్య అడ్జస్ట్మెంట్ తక్కువై భర్తను వదిలేస్తున్నారు.

**నేటి జీవనశైలి విధానం మారిపోయింది. వివాహ వ్యవస్థను గౌరవించడం మానేశారు. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ కావాలి. స్వేచ్ఛ ముసుగులో ఏమైనా చేస్తామనే ధోరణి పెరిగిపోయింది. చదువుల పేరుతో విజ్ఞానాన్ని పెంచుకున్నారు. విజ్ఞానం పేరుతో సంప్రదాయాలకు సమాధి కడుతున్నారు. ప్రతి ఒక్కరిలో ఆర్థిక స్వేచ్ఛ ఎక్కువైంది. తన మాటే నెగ్గాలనే ధోరణి పెరిగిపోయింది. ఒకరిపై మరొకరు ఆధిపత్యం చలాయిస్తున్నారు. ఒకరి మీద ఒకరికి ప్రేమానురాగాలు తగ్గిపోయాయి. నిండు నూరేళ్ల దాంపత్య జీవితానికి ఆదిలోనే ఫుల్ స్టాప్ పెడుతున్నారు. ఉద్యోగ ఒత్తిడి వల్ల దాంపత్య జీవితానికి సమయం కేటాయించలేకపోతున్నారు. జీవితం యాంత్రికం అయిపోయింది. సామాజిక సమస్యల పట్ల అవగాహన కొరవడింది.. పిల్లల జీవితాలు, సాంప్రదాయాలు పక్కన పెట్టేస్తున్నారు. స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నారు. సమాజ కట్టుబాట్లకు విలువనిచ్చే వారు లేరు. ఇది నేటి దంపతుల స్థితి**

**సొంత బిడ్డల జీవితాలను నాశనం చేస్తున్న తల్లిదండ్రులు :**

చిన్నప్పటి నుంచి ఎంతో గారాబంగా, ప్రేమగా పెంచి పెళ్లి చేసి అత్తవారింటికి పంపుతున్నారు ఆడబిడ్డ తల్లిదండ్రులు. భర్త బయట ఉద్యోగానికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి అలసిపోయి తన భార్యను ఒక మాట అంటే నన్నే తిడతావా అంటూ అమ్మాయి తన తల్లికి లేదా తండ్రికి ఫోన్ చేసి నన్ను ఇలా తిట్టాడు... అలా తిట్టాడు అని చెప్పడంతో అమ్మాయి తల్లిదండ్రులు వాడెవడు నిన్ను తిట్టడం, నీ కాలు కింద పెట్టకుండా నిన్ను పెంచాము...! నీవు నీ అత్తగారింట్లో ఒక్క మాట కూడా వినకుండా వెంటనే నీ బట్టలు సర్దుకుని మన ఇంటికి వచ్చేయమ్మా...! అని చెప్పడంతో నా తల్లిదండ్రులే చెప్పారు కదా అని వారి మాట విని తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి తన సంసార జీవితాన్ని అమ్మాయి తల్లిదండ్రుల చెప్పుడు మాటలతో జీవితం నాశనం చేసుకుంటున్నారు.

### అవగాహన లేకపోవడం వల్లే కాపురాలు విచ్ఛిన్నం

: చెరువుకొమ్ము కృష్ణ గౌడ్, మేడ్చల్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు



ప్రతి ఒక్కరి జీవితం యాంత్రికం అయిపోవడం, సామాజిక సమస్యలపై దంపతులకు అవగాహన లేకపోవడం వల్ల కాపురాలు విచ్ఛిన్నమవుతున్నాయి. పిల్లల భవిష్యత్తు గురించి వారి పట్ల ప్రేమ పంచుకునే ఓపిక లేక నేటి దంపతులు విడిపోతున్నారు. ప్రస్తుతం కోర్టులలో ఫ్యామిలీ కేసులు, విడాకుల కేసులు రోజు రోజుకు ఎక్కువవుతు న్నాయి. ఉమ్మడి కుటుంబం కాపురాలపై అవగాహన లేకపోవడం వంటి వాటితో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అన్నదమ్ముల ప్రేమ, ఆధిపత్య ధోరణి తగ్గించుకొని ఒకరినొకరు అర్థం చేసుకుంటే కాపురాలు చక్కబడతాయి. తల్లిదండ్రుల ప్రేమ, అక్క చెల్లెల ప్రేమ, అత్తమామల ప్రేమలు లేకుండా దూరమైపోతున్నారు.

# వేతన సవరణ కమిటీ పరిగణనను బట్టి దినసరి కార్మికులకు జీత భత్యాలు చెల్లించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 30 ):** ప్రభుత్వ విభాగాల్లో వేతన సవరణ కమిటీ పరిగణనను బట్టి దినసరి కార్మికులకు జీత భత్యాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నాన్ మాస్టర్ రోల్ ఉద్యోగ వేతన స్థిరీకరణ (ఎన్ఎంఆర్) పై వివిధ శాఖల అధికారు లతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న హాజరు పట్టిక(ఎన్ఎంఆర్)లో లేని కార్మికులకు వేతన సవరణ కమిటీ సిఫారసు మేరకు కనీస వేతనాలను అందించాలన్నారు. నైపుణ్యం, నైపుణ్యం లేని, పాక్షిక నైపుణ్యం కలిగిన దినసరి కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాల పెంపుకు అనుగుణంగా అందించాలన్నారు. గ్రామీణ, మున్సిపల్ పరిధిల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, డిహెచ్ఎస్ఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, విద్యుత్ శాఖ ఎస్ఇ రవి ప్రసాద్, డిబిసిడిఓ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్ జాం రవి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 30):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పవన్ కుమార్ ను శుక్రవారం మూడు చింతల పల్లి తాజా మాజీ సర్పంచ్ జాం రవి, పలువురు నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు,వి. మురళి గౌడ్,మాజీ వార్డు సభ్యులు వేణుగోపాల్, రాజేంద్రప్రసాద్,యాదగిరి, నరసింహులు,క్యాసారం శ్రీనివాస్ చారి ఉన్నారు.

# ప్రొసీడింగ్‌లకే పరిమితం

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 30): కొడంగల్ పట్టణంలో శిథిలవస్థలో ఉన్న

- షాదీ ఖానా నిర్మాణ పనులు చేపట్టాలి
- ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్



షాదీ ఖానా (ఉర్దూ ఘర్) నూతన నిర్మాణం కోసం ఆందోళన లు, ధర్నాలు చేస్తే ప్రభుత్వం ప్రొసీడింగ్ జారీ చేయడం తప్ప పనులు చేపట్టక పోవడం సరైంది కాదని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడుకుందని ఆరోపించారు. ముస్లిం, మైనారిటీలకు మెరుగైన జీవన స్థితిగతులను కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యిందని విమర్శించారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిలో వెనకడుగు వేయడంలో ఆంతార్యం ఏంటో అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా షాదీఖానా శిథిలావస్థలో ఉందని, ఇప్పటికైనా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎండీ.సర్తాజ్ హుస్సేన్, షేక్ రుమన్, ఎండీ. ముర్తజా హుస్సేన్, ఎండీ. అజర్, సయ్యద్ అక్తర్ హుస్సేన్, షేక్ ఆబీద్, ఎండీ. ఖాద్రి, ఎండీ.అమీర్ హుస్సేన్, ఎండీ.ఖాలీద్, ఎండీ.సలీం, ఎండీ.సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి ఉన్నారు.

# ద్విచక్ర వాహనం నుండి కింద పడి వ్యక్తి మృతి



**నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (మే 30):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటం తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణంలోని శివరాం నగర్ కాలనీకి చెందిన నాలాపురం సుధాకర్ (43) గురువారం రాత్రి ద్విచక్ర వాహనం పై మోమిన్ పేట్ నుండి వికారాబాద్ వస్తుండగా గేట్ వనంపల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటం తో సుధాకర్ కు తీవ్ర గాయాలు కావడంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు.శుక్రవారం ఉదయం సుధాకర్ చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషిచేయాలి

– సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 30): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను ప్రజలకు మరింత చేరువచేసేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషిచేయాలని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు కోరారు. కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబిఏ గార్డెన్‌లో శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, ఇంఛార్జులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ధారాసింగ్‌నాయక్, డిసిసి అధ్యక్షులు, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం, కాంగ్రెస్ బ్లాక్, మండల నూతన అధ్యక్ష నియామకాలకై దరకాస్తులు, కార్యకర్తల అభిప్రాయాల స్వీకరణల సేకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి, ఇంచార్జ్‌లు శివసేనారెడ్డి,ధారా సింగ్, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. మహాత్మా గాంధీ ఏఐసిసి అధ్యక్షులుగా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారి శాంతి సందేశాలను, అహింస మార్గాలను ప్రజలకు చేరవేయాలని కోరారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారి ఆశయాలను, భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరిస్తూ రాజ్యాంగాన్ని కాపాడాలని సూచించారు. అదేవిధంగా బిజెపి కేంద్రమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించారని, అమిత్‌షా వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించి రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయంపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలందరూ ఐకమత్యంగా యూనిటీతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేశారని కార్యకర్తలను అభినందించారు. అదేవిధంగా కార్యకర్తల సమస్యలను తెలుసుకొని వాటిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో చూపిన స్ఫూర్తితో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ మద్దతు అభ్యర్తులను గెలిపించి పార్టీ జెండా ఎగురవేయాలని వారు కోరారు. అనంతరం నూతన కార్యవర్గ కమిటీలో పార్టీ పదవుల కోసం ఆశావాహులు అప్లికేషన్ చేసుకోవాలని, అదేవిధంగా ఎన్నికైన తర్వాత పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలను నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మా నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికాంత్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాడెమోని దళపతి గౌడ్, కెఎన్‌ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోసు రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాహంగీర్ అలీ, సత్యం యాదవ్, జాంగిర్ బాబా, రామచంద్రనాయక్, వేణుగోపాల్, అశోక్, శంకర్, రామకృష్ణ, రాజేందర్ గౌడ్, నరేష్ నాయక్, సందీప్, కుమార్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సప్పగూడలో వినికిడి సమస్యలపై ఉచితవైద్య శిబిరం





నందిగామ, మేజర్‌న్యూస్ (మే 30): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో శుక్రవారం మా రీసెర్చ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వినికిడి సమస్యలపై నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు, చిన్నారులకు శిబిరంలో వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మా రీసెర్చ్ ఫౌండేషన్ ప్రతినిధులు సునిత, జి. కుమార్, వైద్యబృందం డాక్టర్ కోమల్, దీపిక, అఖిల్, సాయికిరణ్, సాహితి, స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జూన్9 వరకు రెండవ దశ దోస్త్ ప్రక్రియ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 30): ఇంటర్మీడియట్ పూర్తి చే సుకున్న విద్యార్థిని, విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ తప్పనిసరని షాద్‌నగర్ గిరిజన సంక్షే మ మహిళా గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. ఇందుకోసం రెండవ దశ దోస్త్ ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగుతుందని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు దోస్త్ రిజిస్ట్రేషన్ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మరిన్ని వివరాల కోసం 6305051490, 9885003390,9703441345 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికై ఎమ్మెల్యేకు వినతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 30) : కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబిఏ గార్డెన్‌లో శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హజరయ్యారు. కార్యకర్తల సమావేశం అనంతరం తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి నూతన అధ్యాక్షులుగా తనను నియమించాలంటు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్‌యాదవ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అట్లాటిక్ చైర్మన్ శివసేన రెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, ఇంచార్జ్ ధారా సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నరేష్ ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆరిఫ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, గ్రామ అధ్యక్షులు రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీను, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాలు మంచి విద్యాబోధన

జిల్లేడు– చౌదరి గూడెం:( మే:30): మండల కేంద్రము లో శుక్రవారం నాడు స్థానిక ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు ఈ. నీలమోహన్ నాయక్ ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లల ను బడిలో చేర్పించ అండి అనే కార్యక్రమములో బాగంగా చౌదరి గూడెం మండల లోని పురవీధులలో ఇల్లు ఇల్లు తిరుగుతూ మి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించ లని ప్రధానోపాధ్యాయు రాలు నీలమొహన్ నాయక్ తెలిపారు. పాఠశాలలో పని చేసే తోటి ఉపాధ్యాయులు కలసి పిల్లల తలితంద్రులకు వివరిస్తూ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు. ఉచిత వర్క్ బుక్ లు. ఉచిత ఏకరూప దుస్తులు. సన్న బియ్యం తో కూడిన భోజనం, వారానికి మూడు సార్లు గుడ్లు. రగిజవా. నవోదయ, గురుకుల పాఠశాల లకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని అమే తెలిపారు. మన ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా తీసుకుని విద్యార్థులకు మంచి విద్యాబోధన చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు అమే తెలిపారు. ఇంకా కంప్యూటర్, మరియు ట్యాబ్ లచే డిజిటల్ తరగతులు నిర్వహించ ట ము జరుగుతుందని ఆమె తెలిపారు. దయచేసి చదువు ను కొనకండి, చదువు ను చదువు కునే విధంగా చేయండి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. శివలింగ మ్మ. ఎస్. చందర్ నాయక్, ఎం. మాలతి, ఎం. హరిత, ఎం. కవిత, జి. మహేష్, లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

★ మండల విద్యుత్ ఏఈ బాజి సింగ్ ★విద్యుత్ వినియోగదారులు సహకరించాలి



మంచాల, మేజర్ న్యూస్ (మే 30) : మండలంలోని నోముల గ్రామంలో నేడు ఉదయం 10:30 నుండి 4:30 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ బాజి సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వలన నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.